నేను బతికున్నంత కాలం రాజ్యాంగాన్నెవరూ మార్చలేరు

నెహ్రూ అవహేళన చేస్తే ఇందిరమ్మ తూట్లు పొడిచారు

- రాజ్యాంగంలో మతపరమైన రిజర్వేషన్లకు తావులేదు
- ఎస్సీ వర్గీకరణకు మేం అనుకూలం... మాదిగలకు అండగా ఉంటా
- తెలంగాణాలో ఆర్ఆర్ టాక్స్... అక్రమ వసూళ్లు
- మెదక్ జిల్లాలో ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోడీ

మెదక్బ్యూరో/మెదక్ప్రభన్యూస్ప్రతినిధి: తాను బతుకున్నంత కాలం రాజ్యాంగాన్ని ఎవరూ మార్చలేరు.. భారత రాజ్యాంగం పవిత్ర గ్రంథం లాంటిది.. రాజ్యాంగం, రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోంది.. మోడీ బతికున్నంత వరకు రాజ్యాంగాన్ని కదిలించే శక్తి, వ్యక్తి ఎవరూ లేరని భారత ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. మంగళవారం మెదక్ జిల్లా చిల్వేర చౌరస్తాలో బీజేపీ తలపెట్టిన విశాల జనసభకు ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ మూడోసారి అధికారంలోకి రాగానే రాజ్యాంగం రాసి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వాడవాడలో పండగ వాతావరణంలో ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పులను మోసాలను అవినీతిని బయటపెట్టి దోషిగా నిలబెడతామని స్పష్టం చేశారు.ప్రజా కాంగ్రెస్ నాయకులు అవమానపరుస్తున్నారని విమర్శించారు. మాకు రాజ్యాంగమే భారతం, రామాయణం, ఖురాన్, బైబిల్ అన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా దిగజారుతుందన్నారు.మతపరమైన రిజర్వేషన్లు కొనసాగించే ప్రసక్తేలేదని మోడీ స్పష్టం చేశారు. ఎస్సి, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు కాపాడుతామన్నారు. ఎస్సీ వర్గీకరణకు తాము సానుకూలంగా ఉన్నామని, మాదిగలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఆర్ఆర్ఆర్ లాంటి సూపర్ హిట్ సినిమా ఇస్తే.. టీ కాంగ్రెస్ మాత్రం డబుల్ ఆర్ ట్యాక్స్ ఇచ్చిందని ప్రధాని నరేంద్ర మోడీ సెటైర్ వేశారు.

ఢిల్లీకి ఆర్ ఆర్ ట్యాక్స్

ఆర్ఆర్ పేరుతో వ్యాపారుల వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం ట్యాక్స్ వసూలు చేస్తోందని ఆరోపించారు. ఈ సొమ్మంతా వెనుకడోర్ నుంచి ఢిల్లీకి చేరుతోందని, ఆర్ఆర్ ఎవరో మీకు ఇప్పటికే అర్థమై ఉంటుందని వ్యాఖ్యానించారు. ఈ ఆర్ఆర్ ట్యాక్స్ ను అడ్డుకోకపోతే సర్వనాశనం తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్-బీఆర్ఎస్ ఒకగూటి పక్షులే అని, అవినీతి రాకెట్లో ఈ రెండు పార్టీలు భాగస్వాములేనని మోడీ ఆరోపించారు. మొన్నటి వరకు తెలంగాణ ను బీఆర్ఎస్ దోచుకుంటే ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పాలనలో ఓటుకు నోటు కేసును తొక్కిపెడితే.. ఇప్పుడు కాళేశ్వరం అవినీతి ఫైల్సు కాంగ్రెస్ తొక్కిపెడుతోందని హాట్ కామెంట్స్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాళేశ్వరంపై పెద్ద ఎత్తున కాంగ్రెస్ మాట్లాడింది..ఇప్పుడు మౌనం వహిస్తుం దని పేర్కొన్నారు. లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ నేతలతో పాటు ఢిల్లీలో కాంగ్రెస్ మిత్రపక్ష నేతలు ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పంచ సూత్రాలు పేరుతో రాజకీయాలు చేస్తోందని, కాంగ్రెస్ పంచసూత్రాలు అంటే అవినీతి, అబద్ధాలు, మాఫియా, కుటుంబ రాజకీయాలు, ఓటు బ్యాంకు రాజకీయాలని ఎద్దేవా చేశారు. రాజకీయ సంకుచిత భావనతో అభివృద్ధిని కాంగ్రెస్ అడ్డుకుంటోందని ధ్వజమెత్తారు.

ఫేక్ వీడియోలతో గందరగోళం

ప్రతిపక్షాలు ఓటమి భయంతో ఫేక్ వీడియోల ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని మోడీ మండిపడ్డారు. ఇందులో ఆర్ఆర్ (రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పేరు ప్రస్తావించకుండా) పాత్ర ఉందని ఆరోపించారు. ఫేక్ వీడియోలు విడుదల చేసే వారిని విడిచిపెట్టేది లేదని స్పష్టంచేశారు. ఆర్ఆర్ కు ప్రజలు ఓటు రూపంలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రఘునందన్ రావు, బీబీ పాటిలు మీరు వేసే ఓటు నేరుగా ఢిల్లీలో ఉన్న మోడీకి చేరుతుందని చెప్పారు. ఇండియా కూటమికి ఈసారి చరిత్రలో ఎన్నడూ రానన్ని తక్కువ సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. ప్రతిపక్షాలు తాము గెలవకపోతే ఈవీఎంలపై కూడా నిందలు వేస్తాయని విమర్శించారు. గత పదేండ్లలో ఎన్డీఏ ప్రభుత్వం దేశాన్ని ఎంత అభివృద్ధి చేసిందో మీరంతా చూశారు.ఒకప్పుడు ప్రపంచం మొత్తం అభివృద్ధిలో దూసుకుపోతుంటే.. కాంగ్రెస్ కరప్షన్ తో అవినీతి ఊబిలోకి నెట్టేసి దేశాన్ని మొత్తం ముంచేసిందని విమర్శించారు. పాలసీ పెరాలసిస్ తో విధాన పరమైన నిర్ణయాలతో నిస్సహాయంగా మార్చిందన్నారు.కానీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక అవినీతి ఊబి నుంచి దేశాన్ని అతి కష్టంగా బయటకు తీసుకొచ్చిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉంటే అక్కడ ఐదు సూత్రాలను నమ్మి రాజకీయం చేస్తుందన్నారు.

అబద్ధపు వాగ్దానాలు, ఓటుబ్యాంకు రాజకీయం, మాఫియా, అపరాధులను పెంచి పోషించడం, కుటుంబ పాలన, కరప్షన్ ను నమ్ముకుందని విమర్శించారు.ఈ ఐదు సూత్రాలే చేతిగుర్తు అని ఎద్దేవాచేశారు.వీటితోనే కాంగ్రెస్ పాలిం చిందన్నారు.పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తుల నుంచి ట్యాక్స్ వసూ లు చేస్తున్నారని ఆరోపించారు.అందులో వాటా నల్లధనం రూప కంగా ఢిల్లీకి పోతోందన్నారు.మీకు ఆ డబుల్ ఆర్ ఎవరో అందరికీ తెలుసు అని అన్నారు.

అప్పుడు బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్

ట్యాక్స్ వసూళ్లతో ఐదేండ్లలో రాష్ట్రాన్ని నాశనం చేస్తారన్నారు.ఎంతగా అంటే తెలంగాణ ప్రజలు తిరిగి కోలుకోనంతగా దోచేస్తారని విమర్శించారు.మొన్నటి వరకు బీఆర్ఎస్ మొత్తం దోచుకుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్క గూటి పక్షులే.. అవి వేర్వేరు కావన్నారు.కాంగ్రెస్ మిమ్మల్ని దోచుకునేందుకు కొత్త విధానాన్ని తీసుకొస్తోందన్నారు.ఇన్ హరిటెన్స్(వారసత్వ సంప) ట్యాక్స్ తీసుకురావాలని కుట్రచేస్తోందన్నారు. ఇది అమలుచేస్తే మీరు జీవితాంతం కష్టపడి దాచుకున్న సొమ్మును మీ మరణం తర్వాత మీ వారసులకు ఇవ్వలేరని వాపోయారు.అలాంటి విధానాన్ని కాంగ్రెస్ తీసుకురానుందని దుయ్యబట్టారు.55 శాతం వసూలు చేయాలని చూస్తోందనిదీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

గుజరాత్ పెత్తనమా? తెలంగాణ పౌరుషమా?

తెలంగాణకు ప్రధాని మోడీ ఇచ్చింది గాడిద గుడ్డు

భాజపాతో కేసీఆర్ చీకటి ఒప్పందం

- ఎన్నికలయ్యాక భాజపాతో భారాస పొత్తు
- రిజర్వేషన్ ఉండాలంటే బీజేపీని ఓడించాలి
- ఢిల్లీ పోలీసులను పంపి బెదిరిస్తున్నారు
- తేల్చుకుందాం రండి... రేగొండ జనజాతర సభలో తెలంగాణ సీఎం

ఉమ్మడి వరంగల్, ప్రభన్యూస్ బ్యూరో: గుజరాత్ అహం కారానికి, తెలంగాణ పౌరుషానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు, సెమీఫైనల్‌లో బీఆర్ఎస్‌ను బండకేసికొట్టాం... లేవకుండా చేశాం... ఫైనల్‌లో బీజేపీకి, కాంగ్రెస్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీని ఓడిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు. మంగళవారం హనుమకొండ జిల్లా భూపాలపల్లి జిల్లా మధ్య రేగొండలో జనజాతర సభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం జరిగిందని, దాన్ని నిన్న జరిగిన ఖమ్మం సభలో కేసీఆర్ బయటపెట్టారన్నారు. తెలంగాణలో 10 నుంచి 12 ఎంపీ స్థానాలను బీఆర్ఎస్‌కు ఇస్తే కేంద్రంలో హంగ్ ప్రభుత్వం ఏర్పడు తుందని.. నామా నాగేశ్వర్‌రావు మంత్రి అవుతారని చెప్పారంటే బీఆర్ఎస్, బీజేపీల మధ్య జరిగిన చీకటి ఒప్పందం బహిర్గ తమైందన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడీ 400 ఎంపీస్థానాలను ఇస్తే మూడోసారి ప్రధాన మంత్రి అయి రిజర్వేషన్లను రద్దుచేస్తానని బీజేపీ ప్రకటిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 1978లోనే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఇచ్చిందని గుర్తుచేశారు. 1990లో బీసీ మండల్ ఆధ్వర్యంలో కమిషన్ వేస్తే బీసీలు 52 శాతం ఉన్నారని వారికి 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని సూచిస్తే మండల్‌కు వ్యతిరేకంగా ఆనాడు బీజేపీ నేత ఎల్‌కే అద్వానీ రథయాత్ర నిర్వహించి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉద్యమించారని రేవంత్‌రెడ్డి అన్నారు. రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళితే బీసీ జనా భాను ఒప్పించండి.. జనాభా ఆధారంగా ఎస్సీ, ఎస్టీ బీసీలకు 52 శా తం రిజర్వేషన్లు పెంచుకోవచ్చని, అది జరగాలంటే ముందుగా బీసీ జనగణన జరగాలని సుప్రీంకోర్టు ఆదేశించిందని రేవంత్‌రెడ్డి అన్నా రు. ఆరోజు నుంచి ఈరోజు వరకు కూడా బీసీ గణన జరగలేదని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముందుగా బీసీ సంక్షే మ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బీసీ గణన జరిపించాలని, జనాభా ప్రాతిపదికన నిధులు ఇస్తామని చెప్పడం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డిఅన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం బయటపడిందని ఖమ్మం ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ మాట ద్వారా స్పష్టమైందని రేవంత్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య చీకటి ఒప్ప ందం జరిగినా... కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌ను నేలకేసి కొట్టా రన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ముం దుగానే అనకొండ ఆరూరి రమేష్‌ను బీజేపీలోకి పంపించిందన్నారు. ఆరూరి రమేష్ గెలిచేందుకు బీఆర్ఎస్ నుంచి అనామత్‌గా నిలబెట్టి బలిచేస్తున్నారని రేవంత్‌రెడ్డిఅన్నారు.

రాహుల్‌ను ప్రధాన మంత్రిగా చేయాలి

దేశ సమైక్య, దేశ ప్రజల సంక్షేమం కోసం బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతిగా పనిచేస్తున్న రాహుల్‌గాంధీని ప్రధానిని చేద్దామని రేవంత్‌రెడ్డి అన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి దేశ ప్రజలకు బీజేపీతో పొంచి ఉన్న ముప్పుతో భయపడవద్దని, ప్రజలకు ఆత్మస్థైర్యాన్ని ఇచ్చారని రేవంత్‌రెడ్డి అన్నారు.

కాంగ్రెస్ రిజర్వేషన్ల వల్లనే సీతక్క మంత్రి అయ్యారు!

కాంగ్రెస్ పార్టీ కల్పించినటువంటి రిజర్వేషన్ల వల్లనే ఆదివాసీ బిడ్డ, మా అక్క సీతక్క మంత్రి అయ్యారని రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వరంగల్ ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న కడియం కావ్య కూడాఅంబేద్కర్ ద్వారా రాజ్యాంగ కల్పించిన రిజర్వేషన్లతో కాంగ్రెస్ కల్పించినటువంటి ఎస్సీ రిజర్వేషన్‌తో డాక్టర్ అయిందని, ఈరోజు వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చారన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ బీసీలకు రాజ్యాంగ పరంగా కాంగ్రెస్ పార్టీ కల్పించిన రిజర్వేషన్లు రద్దుచేస్తున్నారని, రిజర్వేషన్లు నిలబడాలంటే అహంకారపూరితంగా వ్యవహరిస్తున్న బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు.

నిడదవోలు- కొవ్వూరు సెక్షన్‌లో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్

అమరావతి, ఆంధ్రప్రభ: దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలో నిడదవోలు-కొవ్వూరు స్టేషన్‌ల మధ్య 14.82 కిలోమీటర్ల మేర అధునాతన ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్‌ను ప్రారంభించింది. డివిజనల్ రైల్వే నెట్‌వర్క్‌లో భద్రత, సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా తొమ్మిది నెలల కాలంలో రూ.21.83 కోట్ల పెట్టుబడితో అత్యంత రద్దీ సెక్షన్‌లో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను అమలు చేసింది. ఆటోమేటిక్ సిగ్నల్స్ ఉపయోగించి ఈ బ్లాక్‌ల మధ్య రైళ్ల కదలికను ఈ సిస్టమ్ నియంత్రిస్తుంది. భద్రత, సెక్షనల్ సామర్థ్యాన్ని పెంచుతుంది. కాగా విజయవాడ డివిజన్‌లో మొత్తం 37.7 కి.మీ పొడవున ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్‌ను ఇప్పటికే అమర్చారు. విజయవాడ-గన్నవరం, విజయవాడ-కృష్ణా కెనాల్ జంక్షన్ మధ్య ఉన్నాయి. అలాగే భారీ రద్దీ ఉన్న ఇతర ముఖ్యమైన విభాగాల్లో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ పనులు కొనసాగుతున్నాయి. రైల్వే నెట్‌వర్క్‌లో ప్రధానమైన నిడదవోలు-కొవ్వూరు సెక్షన్‌లో ఈ సిస్టం అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రయాణీకులు, సరుకు రవాణా రెండింటికీ సేవలు అందిస్తుంది. ఈ ప్రాంతంలో రైళ్ల సాఫీగా, సురక్షిత మైన కదలికకు ఈవ్యవస్థ గణనీయంగా దోహదపడుతుంది. నిడదవోలు- కొవ్వూరు సెక్షన్ మధ్య మొత్తం 20 ఆటోమేటిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. ప్రీ-స్ట్రెస్డ్ ప్రీకాస్ట్ టెక్నాలజీతో నిర్మించబడ్డాయి. ఈ ప్రక్రియలో లెవల్ క్రాసింగ్ గేట్ నెం.387 కూడా ఇంటర్‌లాక్ చేయబడింది.

సమన్వయంతో హజ్ యాత్ర

మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్

అమరావతి, ఆంధ్రప్రభ: హజ్ యాత్ర విజయవంతం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ ఆదేశించారు. హజ్ యాత్ర-2024 విజయవంతం చేసేందుకు రాష్ట్ర హజ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలో తొలి సన్నద్ధ సమావేశం జరిగింది. సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ మాట్లాడుతూ హజ్ యాత్రకు ఈ ఏడాది కోటా 2,902 మందికి గాను ఇప్పటి వరకు 2,580 మంది నమోదు చేసుకున్నట్లు తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి 728 మంది, హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుండి 1118 మంది, బెంగుళూరు ఎంబార్కేషన్ పాయింట్ నుండి 725 మంది, చెన్నై ఎంబార్కేషన్ పాయింట్ నుండి 9 మంది హజ్ యాత్రకు బయలుదేరనున్నట్లు చెప్పారు. హజ్ యాత్రికులు ఆయా ఎంబార్నేషన్ పాయింట్ల నుండి మే 25 నుండి జూన్ 9 మధ్య బయలుదేరుతారని, సుమారు 38 నుండి 42 రోజుల యాత్ర ముగించుకుని జూలై 1 నుండి 21 లోపు తిరిగి విజయవాడకు చేరుకుంటారని తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ నుండి యాత్రికుల ప్రయాణానికి స్పైస్ జెట్ తన సేవలు అందించటానికి ముందుకు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

గన్నవరం మదరసాలో వసతి..

హజ్ యాత్రికుల సౌకర్యం కొరకు గన్నవరం ఎయిర్ పోర్ట్ సమీపంలోని మదరసాలో వసతి ఏర్పాటు చేయనున్నట్లు హర్షవర్ధన్ తెలిపారు. మదర్సా వద్ద టెంట్లు, ఎయిర్ కూలర్లు సిద్ధం చేయాలని, పరిశుభ్రతకు పెద్ద పీట వేయాలని, అంతరాయం లేకుండ నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని హర్షవర్ధన్ ఆదేశించారు. అలాగే భద్రత చర్యల్లో భాగంగా మహిళా పోలీసులను సైతం ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్టీసీ అధికారులు ఎసీ బస్సుల్లో యాత్రికులను మదరసా నుండి గన్నవరం ఎయిర్ పోర్టుకు పంపించే సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. హజ్ యాత్రికుల సౌకర్యార్థం 24 గంటలు పనిచేసేలా మదరసా వద్ద మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి అవసరమైన వారికి వ్యాక్సినేషన్, వైద్య సహాయం అందించాలని వైద్య, ఆరోగ్యశాఖాధికారులను ఆదేశించారు.

ఉపాధి కోల్పోయిన మత్స్యకారులకు జీవనభృతి

రేపటి నుంచి ఎన్యుమరేషన్ ప్రారంభం

అమరావతి. ఆంధ్రప్రభ: సముద్రంలో చేపలవేటపై 61 రోజుల పాటు నిషేధం విధించిన నేపథ్యంలో ఉపాధి కోల్పోయిన వారికి జీవనభృతి అందించేందుకు ఈనెల 2 గురువారం నుంచి ఎన్యుమరేషన్ ప్రక్రియను చేపట్టనున్నట్టు మత్స్యశాఖ కమిషనర్ ఏ.సూర్యకుమారి తెలిపారు. ఈ మేరకు మీడియాకు ప్రకటన విడుదల చేశారు. క్షేత్రస్థాయికి వెళ్ళి వేట నిషేధం వల్ల ఉపాధి కోల్పోయిన వారి వివరాలను సేకరించి అర్హులైన లబ్దిదారుల జాబితాను రూపొందించనున్నట్టు తెలిపారు. లబ్దిదారులకు జీవనభృతి కల్పించేందుకు ఎన్నికల కమిషన్ అనుమతి కూడా తీసుకున్నట్టు వెల్లడించారు. ఎన్యుమరేషన్ కోసం వచ్చే సిబ్బందికి మత్స్యకారులు సహకరించాలని కోరారు.

ఎండ ప్రచండం

- జి.సంగవరంలో 46.4 డిగ్రీల సెల్సియస్ అత్యధిక ఉష్ణోగ్రత
- నేటి నుంచి నాలుగు రోజుల పాటు సెగ భగలే
- నేడు 250 మండలాల్లో వడగాల్పులు

అమరావతి, ఆంధ్రప్రభ: రోజు రోజుకు పెరుగుతున్న ఎండలు దడ పుట్టిస్తున్నాయి. మండుతున్న ఎండలకు వడగాల్పులు తోడవ్వడంతో జనం అల్లాడిపోతున్నారు. మంగళవారం కర్నూలు జిల్లా జి.సింగవరంలో 46.4 డిగ్రీల సెల్సియస్ అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. నంద్యాల జిల్లా గోస్పాడులో 46.3, వైయస్సార్ జిల్లా బలపనూరులో 45.9, విజయనగరం జిల్లా రాజాంలో 45.3, అనకాపల్లి జిల్లా రావికమతంలో 44.8, అనంతపురం జిల్లా బోప్పేపల్లెలో 44.7, అన్నమయ్య జిల్లా పెద్దమండ్యం, ప్రకాశం దొనకొండ 44.6, మన్యం జిల్లా సాలూరు, నెల్లూరు జిల్లా వేపినాపి అక్కమాం బాపురంలో 44.4, అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 15 జిల్లాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా 67 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 83 మండలాల్లో వడగాల్పులు వీచాయి.

నేటి (బుధవారం) నుంచి నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతా ల్లోని ఎక్కువ జిల్లాల్లో 47 డిగ్రీల సెల్సియస్ అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉన్నట్లు విపత్తు నిర్వహణ సంస్థ పేర్కొం ది. బుధవారం నుంచి ఈనెల 4వ తేదీ వరకు రాష్ట్రంలో అత్యధికంగా నమోదయ్యే అత్యధిక ఉష్ణోగ్రతల వివరాలు ఇలా ఉన్నాయి.

మే 01 బుధవారం

శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణ ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, వైయస్సార్,తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 45 -47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు,బాపట్ల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 44-45 డిగ్రీల ల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. విశాఖపట్నం, అనకాపల్లి, కోనసీమ,శ్రీ సత్యసాయి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 42-44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

2వ తేదీ గురువారం

విజయనగరం, పార్వతీపురంమన్యం, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, వైయస్సార్, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 45-47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, కర్నూలు, అనంతపురం, శ్రీ సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 43-45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకా శం ఉంది. విశాఖపట్నం, అనకాపల్లి, కోనసీమ ,పశ్చిమ గోదావరి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 40-42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

03వ తేదీ శుక్రవారం

పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, వైయస్సార్ జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 45-47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణ ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, కర్నూలు, అనంతపురం, శ్రీ సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 42- 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 40-42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

04వ తేదీ శనివారం

విజయనగరం, పార్వతీపురం మన్యం, పల్నాడు, వైయస్సార్ జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 45- 47 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 42- 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. విశాఖపట్నం, అనకాపల్లి, కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 40-42డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

అప్రమత్తంగా ఉండండి

ఐఎండి సూచనల ప్రకారం బుధవారం 34 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 216 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ చెప్పారు. శ్రీకాకుళం 6 , విజయనగరం 16, పార్వతీపురంమన్యం 12 మండలాల్లో తీవ్రవడగాల్పులు, శ్రీకాకుళం 15 , విజయనగరం 9, పార్వతీపురంమన్యం 2, అల్లూరిసీతారామరాజు 10, విశాఖపట్నం1 ... అనకాపల్లి 15, కాకినాడ 12, కోనసీమ 3, తూర్పుగోదావరి 15, ఏలూరు 8, కృష్ణా 8, ఎన్టీఆర్ 6, గుంటూరు 15, పల్నాడు 21, బాపట్ల 6, ప్రకాశం 22, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు 18, శ్రీసత్యసాయి 2, తిరుపతి 12, అనంతపురం 4, అన్నమయ్య 3, చిత్తూరు 1, వైయస్సార్ 8 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. ప్రజలు వీలైనంతవరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంట్లోనే ఉండాల్సిందిగా సూచించారు. అత్యవసరమైన పని ఉంటేనే బయటకు రావాలన్నారు.

గంగవరం పోర్టు కార్మికులతో చర్చలు జరిపాం

హైకోర్టుకు ఆదానీ యాజమాన్యం నివేదన



అమరావతి, ఆంధ్రప్రభ: కోర్టు ఆదేశాల మేరకు గంగవరం పోర్టు కార్మికులతో చర్చలు జరిపామని ఆదానీ యాజమాన్యం హైకోర్టుకు నివేదించింది. ఇందుకు సంబంధించిన వివరాలను కోర్టుకు అందించింది. పోర్టు కార్మికుల సమ్మెతో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు బొగ్గు సరఫరా నిలిచిపోయి మూసివేసే పరిస్థితి నెలకొందని దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాల్సిందిగా కోరుతూ స్టీల్స్ ఎగ్జిక్యూటివ్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి బొగ్గు సరఫరాకు లైన్ క్లియర్ చేస్తూ ఆదేశాలు జారీ చేయటంతో పాటు కార్మికుల సమ్మె పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో యాజమాన్యం చర్చలు జరిపినట్లు కోర్టుకు నివేదిం చింది. మంగళవారం ఈ వ్యాజ్యం మరోసారి విచార ణకు వచ్చింది. పోర్టు యాజమాన్యం చర్చల సారాంశాన్ని కోర్టుకు సమర్పించింది. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) చింతల సుమన్ జోక్యం చేసుకుంటూ పోర్టు యాజమాన్యం సమర్పించిన చర్చల వివరాలను పరిశీలించాల్సి ఉందన్నారు. తరువాత దీనిపై కౌంటరు దాఖలు చేస్తామ న్నారు. ఇందుకు కొంత గడువు కావాలని కోరారు. అందుకు న్యాయమూర్తి సానుకూలంగా స్పందిస్తూ తదుపరి విచారణ మే